



# టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్

ప్రపంచ వార్తాపత్రిక

నూతన యెరూషలేము   ప్రపంచవ్యాప్తముగ సంఘములు

పాస్టరు టోనీ అలామో   అలామో క్రిస్టియన్ నేషన్   సంచిక 20800


# ఈ బండ మీద

టోనీ అలామో



1970లో, 1980 మొదట్లో ప్రసారం చేసిన టెలివిజన్ కార్యక్రమంలో టోనీ మరియు సూసన్ అలామో, వాద్య బృందం మరియు గాయకులు

ఇశ్రాయేలు నందు ఒక ప్రకాశవంతమైన దినమున యేసు " 'నేను (మనుష్య కుమారుడను) ఎవరని జనులు చెప్పుకొనుచున్నారు?' అని తన శిష్యులను అడిగెను. వారు 'కొందరు బాప్తిస్మము ఇచ్చు యోహాను అనియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకరు అనియు చెప్పుకొనుచున్నారు' అనిరి. అందుకాయన 'మీరైతే నేను ఎవరినని చెప్పుకొనుచున్నారు?' అని వారిని అడిగెను. అందుకు సీమోను పేతురు 'నీవు సజీవుడైన దేవుని కుమారుడవైన క్రీస్తువు (మెస్సీయవు – రక్షకుడివి)' అని చెప్పెను" (మత్తయి సువార్త 16:13-16).

"అందుకు యేసు 'సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. [అది పరలోకమందున్న దేవుడు, పరిశుద్ధాత్మ – "ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను సువార్త 4:24).] మరియు ఈ బండ మీద (ఈ సత్యము, దేవుని కుమారుడను యేసను నేను ఒక్కడిని మాత్రమే అనునది) నా సంఘమును (ఈ విశ్వమునందు ఏకైక నిజ సంఘము) కట్టుదును, పాతాళలోక ద్వారములు (సాతాను శక్తులు) దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను' " (మత్తయి సువార్త 16:17-18).

పేతురు యుగయుగముల బండ అనే అర్థంలో యేసు ఎన్నడూ చెప్పలేదు. యేసే యుగయుగముల బండ, దేవుని భవనమైన సంఘమునకు ముఖ్యమైన పునాది బండ అని దేవుడు చెప్పారు.[1] యేసే ఆ బండ అని పరిశుద్ధ గ్రంథమంతటా దేవుని వాక్యములు గుర్తిస్తాయి.[2] కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 10:4, "వారందరూ ఆత్మసంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే" అని చెప్తుంది.

దాదాపు క్రైస్తవ సంఘములన్నీ వాస్తవముగా క్రీస్తు సంఘములై, పాతాళలోక ద్వారములు (సాతాను శక్తులు) వాటి యెదుట నిలువనేరవని భావించినట్లయితే, అవన్నీ పాతాళలోక మార్గములో ఎందుకు ఉన్నవి? దీనికి జవాబు చాలా సులభమైనదే. అవి క్రీస్తు సంఘములు కావు. అవి క్రీస్తు అనే నిజమైన బండ మీద నిర్మించినవి కావు.

మొదటగా భ్రష్టత్వము సంభవిస్తేనే గానీ (ఒకప్పుడు క్రీస్తు సంఘములుగా ఉన్న సంఘములన్నీ భ్రష్టత్వము చెందటం) క్రీస్తు భూమికి తిరిగి రాడని 2 థెస్సలొనీకయు 2:3 చెప్తుంది. ఒకప్పుడు క్రీస్తు – దేవుని వాక్యము – మీద నిర్మింపబడిన సంఘములు, దేవుని వాక్యమును ఆచరించటం మానివేసి భ్రష్టత్వము చెందాయి. "ఒకసారి రక్షింపబడినట్లయితే ఇక ఎప్పటికీ రక్షింపబడినట్లే" అను ఉపదేశము ఏదీ పరిశుద్ధ గ్రంథములో ఎక్కడా లేదు.[3] అటువంటి ఉపదేశము సాతాను యొక్క ఉపదేశము (1 యోహాను 4:1-3). ఈ సంఘములు ఇప్పటికే అత్యంత ప్రాణాంతక క్రిమిసంహారక మందులు చల్లబడిన ఈగల గుంపుల వలె భ్రష్టత్వము చెందాయి. అవి ఇక ఎంత మాత్రమూ ప్రభువైన యేసు క్రీస్తుకు చెందినవి కావు.

యేసు మనలను ఆదేశిస్తున్నారు, "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి (సరి అయిన ఏకైక ద్వారము); నాశనమునకు (పాతాళ లోకమునకు) పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు" (మత్తయి సువార్త 7:13).[4]

ఈ విశ్వమంతా ఇప్పుడు దేవునిచే కంపింపచేయబడుచున్నది. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో 12వ అధ్యాయము 25-26 వచనములు చెప్తున్నాయి, "మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయిన యెడల, పరలోకము నుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయము గదా. అప్పుడాయన శబ్దము భూమిని చలింపచేసెను గాని యిప్పుడు నేనింకొకసారి భూమిని మాత్రమేకాక ఆకాశమును కూడ కంపింపచేతును' అని మాట యిచ్చియున్నాడు."

అయితే, క్రీస్తు సంఘము పాతాళలోకపు ద్వారముల వల్ల కంపింపబడుట లేదు మరియు అది దేవుని శక్తి వల్ల కూడా కంపింపబడుటలేదు, ఎందుకనగా దేవుడు తనను తానే వ్యతిరేకించడు. " 'ఇంకొకసారి...' (పై వాక్యములో ఉన్న విధంగా) అను మాట చలింపచేయబడనివి నిలుకడగా ఉండు నిమిత్తము అవి సృష్టింపబడినవన్నట్టు, చలింపచేయబడినవి బొత్తిగా తీసి వేయబడునని అర్థమిచ్చుచున్నది. అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప (మనలో దేవుని జీవము) కలిగియుందము. ఆ కృప కలిగి మనము (క్రీస్తు సంఘము) దేవునియందు వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీయులకు 12:27-29).

క్రీస్తు యొక్క సంఘము ఎన్నడూ కంపింపబడ జాలదు. మత్తయి సువార్త అధ్యాయము 24 లోని 13-15 వచనాలలో యేసు ఈ విధంగా చెప్తారు, "అంతము వరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును.[5] మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును. కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే చదువువాడు గ్రహించుగాక." ఇక్కడే, మునుపటి మూడు ప్రపంచ శక్తులకు (ప్రవ-

(తరువాయి 2వ పేజీలో)

**1** కీర్తనల గ్రంథము 118:21-23, యెషయా గ్రంథము 28:16, మత్తయి సువార్త 21:42-44, అపొస్తలుల కార్యములు 4:10-12, 1 పేతురు 2:6-8 **2** ద్వితీయోపదేశకాండము 32:4-18, 30-31, 1 సమూయేలు 2:2, 2 సమూయేలు 22:1-3, 32, 23:3, కీర్తనల గ్రంథము 18:2, 31, 46, యెషయా గ్రంథము 8:14, 17:7-10, 32:2, రోమీయులకు 9:33, 1 కొరింథీయులకు 10:4, 1 పేతురు 2:8 **3** 1 దినవృత్తాంతములు 28:9, యెహెజ్కేలు 33:12-13, మత్తయి సువార్త 5:13, 12:43-45, 24:45-51, లూకా సువార్త 9:62, యోహాను సువార్త 15:6, రోమీయులకు 11:22, గలతీయులకు 2:17-18, కొలొస్సయులకు, 1:21-23, 1 తిమోతి 1:19, 2 తిమోతి 2:12, హెబ్రీయులకు 3:6-19, 4:1-11, 6:4-8, 10:25-31, 38-39, 1 పేతురు 4:17-18, 2 పేతురు 2:20-22, 1 యోహాను 3:6-10, 2 యోహాను 9, యూదా 5-6, ప్రకటన గ్రంథము 2:4-5, 3:2-3 **4** మత్తయి సువార్త 22:8-14, లూకా సువార్త 13:23-30 **5** మత్తయి సువార్త 10:22, అపొస్తలుల కార్యములు 14:22, రోమీయులకు 11:22, కొలొస్సయులకు 1:22-33, 1 తిమోతి 4:16, 2 తిమోతి 2:1-3, 3:13-17, 4:5, యాకోబు 5:10-11, 1 యోహాను 2:24-25, ప్రకటన గ్రంథము 3:1-5, 11-12, 21

## ఈ బండ మీద

(1వ పేజీ నుండి)

క్త అయిన దానియేలు చెప్పిన వాటికి) భిన్నముగా.. ఏక ప్రపంచ ప్రభుత్వమైన ఐక్యరాజ్యసమితి, వాటికన్ రెండూ కలిసి నాలుగో ప్రపంచ శక్తిగా (మహా సామ్రాజ్యముగా) పనిచేయుచున్న కొత్త ప్రపంచ క్రమము మనకు కనిపిస్తుంది. ఇలాగ ఇది నిజముగా ప్రపంచ వ్యాప్తమైనది.[6] ఇది దేవునికి వ్యతిరేకమైనది, క్రీస్తుకు వ్యతిరేకమైనది, క్రైస్తవులకు వ్యతిరేకమైనది, మిక్కిలి దైవదూషణాత్మకమైనది, మిక్కిలి క్రూరమైనది, దేవుని పట్ల కానీ మనుష్యుని పట్ల కానీ గౌరవము లేనిది. ఇది సాతాను ప్రభుత్వము – నేటి ప్రభుత్వము.

దానియేలు దర్శనములో, దానియేలు గ్రంథములోని 7వ అధ్యాయము 7వ వచనములో చూసినట్లు, నాలుగో రాజ్యము మరియు చివరి రాజ్యము గురించి దానియేలు చెప్పాడు. దీనిని దేవుడు "మృగము" అని, అంత్యక్రీస్తు అని, పూర్తిగా సాతాను ప్రభుత్వము అని చెప్పాడు, అది నేటి ప్రభుత్వమే. దానియేలు తన దర్శనములో ఈ మృగమును, అనగా మనము ఇప్పుడు నివసించుచున్న చివరి రాజ్యమును ఇలా చూశాడు, "ఘోరమును భయంకరమునగు, మహాబల మహాత్త్యములు గలది (ఇప్పుడు అది ఉన్నట్లు); దానికి పెద్ద ఇనుప దంతములు పది కొమ్ములునుండెను. అది సమస్తమును భక్షించుచు తుత్తునియలుగా చేయుచు మిగిలినదానిని కాళ్ళ క్రింద అణగద్రొక్కుచుండెను. అది తనకు ముందుగా నుండిన యితర జంతువులకు (దేశములు) భిన్నమైనది (ఎందుకనగా అది సాతాను యొక్క ఏక ప్రపంచ దేశము, క్రీస్తు విరోధి)."

ఈ చివరి, లోకసంబంధమైన సాతాను రాజ్యము తాను చెయ్యాల్సిన చెడునంతటినీ చేసిన తరువాత, "నేను (దానియేలు) లోక సింహాసనములన్నీ పడద్రోయబడి హిమమువలె ధవళమైన వస్త్రములను ధరించి, శుద్ధమైన గొర్రెబొచ్చు వంటి తలవెంట్రుకలు కలిగిన దేవుడు కూర్చుండియుండుట చూచితిని. ఆయన సింహాసనము అగ్నిజ్వాలల వలె మండుచుండెను. దాని చక్రములు (యూఎఫ్ఓలు[7]) అగ్నివలె ఉండెను. అగ్ని వంటి ప్రవాహము ఆయన (దేవుని) వద్ద నుండి ప్రవహించుచుండెను. వేవేల కొలది (100 మిలియన్లు) పరిచారకులు ఆయనకు (దేవునికి) ఉండిరి, కోట్లకొలది మనుష్యులు ఆయన యెదుట నిలిచిరి,

**6** దానియేలు 2:28–43, 7:1–25, ప్రకటన గ్రంథము అధ్యాయాలు 13, 17, 18 **7** కీర్తనల గ్రంథము 68:17, యెహెజ్కేలు 1:15–21, 10:9–19

## క్రీస్తును పొందిన ఒక యూదుడు

నా ప్రభువు, నా రక్షకుడు, నా మెస్సయ్య అయిన యేసు క్రీస్తును నేను దాదాపు 44 సంవత్సరాల కిందట కలిశాను. ఆయనను తెలుసుకోవడానికి.. చాలా సంతోషంగా ఉండే ఒక చిన్న బాలుడి స్థాయి నుంచి మీకు ఎవరికీ రాకూడదని నేను కోరుకునే పరిస్థితిలోకి వెళ్లిపోయిన యువకుడిగా తయారైన వరకూ నా ప్రయాణం సాగింది. అందువల్ల నా సాక్ష్యాన్ని మీతో పంచుకుంటున్నాను.

నేను ఒక ధార్మిక యూదు కుటుంబంలో పుట్టాను. నా తండ్రి యొక్క తండ్రి ఒక సనాతన యూదుల అధిపతి మరియు గురువు. కాబట్టి నేను, నా అక్క ఇద్దరమూ కూడా సనాతనులం కావాలని మా తండ్రి కోరుకున్నారు. నా తల్లి "సంస్కరింపబడిన" అనబడే యూదు శాఖలో ఉండాలని కోరుకున్నారు. అందువల్ల వారు రాజీకి వచ్చి "సంప్రదాయులు"గా మారారు. ఇంటివద్ద కోషెర్ (యూదులు ఆహారాన్ని సిద్ధపరిచే పద్ధతి) ఉంచటం (కోషెర్ కాని దానిని మేం రెస్టారెంట్లలో తినవచ్చు), ప్రతి వారమూ, ప్రత్యేకించి శరదృతువులో వచ్చే యూదుల సెలవులలో యూదుల ఆరాధనా సమాజముల ప్రార్థనలకు వెళ్లటం వంటి యూదు సంప్రదాయాల్లో చాలావాటిని మేము కొనసాగించాము. నాకు 13 సంవత్సరాల వయసు వచ్చే వరకూ మామూలు పబ్లిక్ స్కూలులో చదువుతూనే స్కూలు ముగిసిన తర్వాత వారానికి రెండు సార్లు, ఆదివారాల్లో ఉదయం పూట హీబ్రూ తరగతులకు వెళ్లాను. నాకు 13 సంవత్సరాల వయసు వచ్చినపుడు "బార్ మిట్జ్వా" జరిగింది. ఈ సంఘటన నా జీవితంలో ఒక పెద్ద మైలురాయి అవ్వాల్సియుంది. ఈ కార్యక్రమంలో తొలుత నేను మొత్తం సభ్య సమాజం ఎదుట వేదికపై నిల్చుని తోరా (బైబిల్ లోని మొదటి 5 గ్రంథాలు) నుంచి వాక్యాలు చదువుతాను. తర్వాత ఆడంబరమైన భారీ ఉత్సవం జరుగుతుంది. కానీ అది నా జీవితంలో అత్యంత దీనమైన రోజు అయ్యింది. ఆహార పదార్థములు సరఫరా చేసిన వారికి, వాద్య బృందానికి, ఫొటోలు తీసినవారికి, పూలకు ఇటువంటి వాటికి నా తల్లి చాలా డబ్బు ఖర్చు చేశారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది బంధువులు, స్నేహితులను ఆహ్వానించారు. అసలు ఈ మతపరమైన కార్యక్రమాలన్నీ ఎందుకోసం అనే సందేహం నాలో మొదలైంది. నాకు 13 సంవత్సరాల వయసు వయసు వచ్చినందుకు, పురుషత్వములోనికి ప్రవేశిస్తున్నందుకు ఈ ఆర్భాటమంతా. నేను పెరుగుతుండగా ఏర్పడిన నమ్మకాలను ప్రశ్నించటం మొదలుపెట్టాను.

అరవయ్యవ దశకం చివరిలో నేను హైస్కూలులో ఉన్నపుడు దేశం తిరుగుబాటులోకి దిగటం చూశాను. వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం, సమానత్వం కోసం నల్లవారు ఉద్యమించటం చూశాను. గత తరం వారిలో మేం చూసిన కపటత్వాన్ని మా తరం వారిలో చాలా మంది ప్రశ్నించటం చూశాను.

హైస్కూలు విద్య పూర్తయిన తర్వాత కళాశాలకు వెళ్ళటమేనని కుటుంబంలో, స్నేహితుల్లో సాధారణంగానే భావించారు. నేను నైతికంగా, శారీరకంగా దిగజారిపోయింది ఇక్కడే.

దేశం ఎదుర్కొంటున్న గందరగోళ పరిస్థితుల విషయమై ఏదైనా చేయాలన్న ఆకాంక్ష నాకు నిజంగా ఉండేది. కానీ ఏం చేయాలన్నది తెలియలేదు. ఒక దేశంగా మనం ఎక్కడి నుంచి వచ్చాము, ఎటు పోతున్నాము అనేది తెలుసుకోవడం కోసం రాజకీయాలు, చరిత్ర గురించి చదవటం మీద నాకు ప్రబలమైన ఆసక్తి ఉండేది. ఆ కాలంలో ప్రపంచాన్ని ముంచెత్తుతున్న అసంఖ్యాకమైన సిద్ధాంతాలు, మతభావనలను పరిశీలించటం కూడా మొదలుపెట్టాను. అవన్నీ కూడా ఏదో లోపించినట్లుగానే కనిపించాయి. ప్రతి సిద్ధాంతమూ నన్ను మరింత లోతుగా చీకటిలోకి తీసుకెళ్లింది. అప్పటివరకూ, శుభ్రంగా జుట్టుకత్తిరించుకుని, మంచివాడిగా, నీతిమంతమైన, మతపరమైన యువకుడిగా ఉన్న నేను.. తరువాతి రెండున్నర సంవత్సరాల్లో క్రమంగా పొడవాటి జుట్టుతో, గంజాయి తాగే, మన దేశ నిర్మాణానికి పునాదులైన సాంఘిక, నైతిక వ్యవస్థలను నిర్మూలించాలనుకునే రాడికల్ లాగా మారిపోయాను. ఆ వ్యవస్థలకు ప్రత్యామ్నాయంగా నేను కోరుకునేది ఏమిటో కూడా నాకు తెలియదు. నేను కలిసిన అనేకరకాల బృందాల్లో లోపాలు, వైఫల్యాలను నేను చూడగలిగాను. చాలావరకూ.. ఆ "వ్యవస్థలు" ఎంత కపటపూరితమైనవో ఆ నాయకులు కూడా అంతే కపటపూరితమైన వారు. వారు డబ్బు కోసం లేదా తమ సొంత అహం కోసం లేదా ఆ రెండిటి కోసం అందులో ఉన్నారు.

1970 మే నెలలో నేను ఉన్న కాలేజీలో ఒక పెద్ద సమావేశం జరిగింది. అది, రాడికల్ ఉద్యమానికి చెందిన పెద్ద పేరున్న నాయకులు పాల్గొని న్యూస్ మీడియాను రాడికలైజ్ చేసి తమ చేతుల్లోకి తీసుకునే మార్గాల గురించి చర్చించాల్సిన సమావేశం. ఆ సమావేశాన్ని నిర్వహించేందుకు సహాయపడుతున్న కొందరు వ్యక్తులు.. పలువురిని చేర్చుకోవటం కోసం లాస్ ఏంజెలెస్ వెళ్లారు. వారు తిరిగివచ్చినపుడు భయంతో స్థాణువులైపోయి వచ్చారు. "ఈ ప్రపంచం పరిసమాప్తం కాబోతోంది!" అని నిబిడాశ్చర్యంతో చెప్పారు. వారు విశ్వాసం కోల్పోయినట్లు కనిపించింది. "జీసస్ ఫ్రీక్స్" (క్రైస్తవ వాదులు) గురించి వారు ఏదో చెప్పారు. కానీ నేను వారి మాటలను నిజంగా పట్టించుకోలేదు. కానీ సత్యం కోసం, జీవితానికి సమాధానాల కోసం నా హృదయంలో ఇంకా విశ్వాసం ఉంది.

దాదాపు రెండు నెలల తర్వాత.. శాన్ ఫ్రాన్సిస్కోలో కాలేజీ సెమిస్టర్ కోర్సు చేసేందుకు కాలిఫోర్నియా వెళ్లటం కోసం ఇంటి నుంచి బయలుదేరాను. రోడ్డు మీద వెళ్లే వాహనాలను లిఫ్ట్ అడిగి వెళ్లాలని నేను నిర్ణయించుకున్నాను. ఫిలడెల్ఫియాలో ప్రధాన రహదారి మీదకు చేరుకున్న కొద్ది నిమిషాలకే నాకు తొలి రైడ్ (ఉచిత ప్రయాణం) లభించింది. వారు నన్ను చికాగోకు తీసుకువెళ్లారు. అక్కడ నేను కొందరు హిప్పీలు ఉండే ప్రదేశాన్ని తెలుసుకుని వారితో కలిసున్నాను. పట్టణం నుంచి బయటకు వెళ్లేందుకు రైడ్ కోసం వెదుకుతున్న వారి సమాచార బోర్డులో నేను నా పేరు, ఫోన్ నంబరు పెట్టాను. రెండు రోజుల్లో నాకు ఒక వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. అతడు శాన్ ఫ్రాన్సిస్కోకు వెళుతున్నాడు. కానీ లాస్ ఏంజెలెస్ వద్ద ఆగుతాడు. లాస్ ఏంజెలెస్ నగరానికి దూరంగా ఉండాలని నా మిత్రులు కొందరు నాకు చెప్పారు. కానీ, ఇది నాకు అత్యుత్తమ అవకాశమని నేను నిర్ణయించుకున్నాను. అయితే.. మేం వాస్తవంగా వెళుతున్న ప్రాంతం హాలీవుడ్ అని తేలింది. ఆ ప్రాంతం సన్సెట్ బులెవార్డ్ నుంచి కొద్ది దూరం మాత్రమే ఉంది. మేం అక్కడికి వెళ్లినపుడు ఎవరూ ఇంట్లో లేరు. దీంతో నేను అపకీర్తి గల సన్సెట్ బులెవార్డ్ చూసొద్దామని నిర్ణయించుకున్నాను. అది ఒక శుక్రవారపు అర్థరాత్రి సమయం. నేను అక్కడికి వెళ్లినపుడు తొలుత కలుసుకున్నది.. ఏదో పంచుతూ ఉన్న కొందరు యువకులను. వారిలో ఒకరు నాకు ఒక కాగితం ముక్క అందివ్వజూపుతూ, "యేసు క్రీస్తు భూమికి తిరిగివస్తున్నాడు. ప్రపంచం పరిసమాప్తం కాబోతున్నది!" అని చెప్పాడు. నేను యేసు క్రీస్తు గురించి ఏమీ వినదలచుకోలేదు.

### టాంజానియా

ప్రభువుకు మహిమా!

మీరు ఆరంభించిన మద్దతుకు నా సంఘములోనున్న నేను, నా చిన్నారులు మా కృతజ్ఞతలను మీకు పంపదలచుకున్నాము. సువార్తను వ్యాప్తి చేయడాన్ని కొనసాగించడానికి మీరు మాకు విశ్వాసం కల్పించారు. నాకోసం ప్రార్థన చేయండి. ఎందుకంటే సవాళ్లు ఎదురవుతున్నాయి. అయినా మేం కొనసాగించాల్సి ఉంటుంది. ఉత్తముడైన ప్రభువు మిమ్మల్ని, పాస్టర్ అలామోను, మొత్తం సంఘాన్ని ఆశీర్వదించును గాక.

కియిరా ఫ్రాంక్

దార్ ఎస్ సలామ్, టాంజానియా

తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను" (దానియేలు 7:9-10).

ఈ దిగ్విజయమైన సభ క్రీస్తు యొక్క సంఘము, దృఢమైన యుగయుగముల బండ అయిన క్రీస్తు మీద నిర్మితమైనది.[8] వీరు పాపమును, సాతానును, లోకాశలను, ప్రపంచమును అధిగమించిన పరిశుద్ధులు.[9] క్రైస్తవులము అని నటిస్తున్న వారెవరూ, మరియు క్రీస్తు నుంచి భ్రష్టత్వము చెందిన వారెవరూ ఈ సభలో ఉండరు.[10] వారు నిత్యకాలమంతా నిత్యమైన అగ్ని గుండములో నిస్సహాయంగా కేకలు వేయుచూ ఉందురు.[11]

క్రీస్తు తండ్రితో, పరిశుద్ధాత్మ చేత మనలో నివసించుటయే కృప. క్రీస్తు యొక్క సంఘము ఏ బండ మీద నిర్మింపబడినదో ఆ బండ స్వయముగా క్రీస్తే.[12] పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరని సంఘము ఇదే (మత్తయి సువార్త 16:18). మనలను పాపరహితులుగా నుంచు గొఱ్ఱపిల్ల (యేసు) రక్తమును బట్టియు, మనమిచ్చు సాక్ష్యమును బట్టియు – అది సజీవ వాక్యమైన క్రీస్తు – బట్టియు జయించియున్నాము (ప్రకటన గ్రంథము 12:11).

అపోస్తలుడైన పౌలు తన "శరీరములోని ముల్లును" (శరీరములోని బలహీనతలు) ఎలా జయించగలడో క్రీస్తు చెప్పెను. ఈ విషయము కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలోని 12వ అధ్యాయము 5-9 వచనములలో వివరించెను. పౌలు తన బలహీనతలయందు అతిశయించుచుదునని చెప్పెను: "ఒకవేళ నేను గర్వంగా మాట్లాడినా, నేను ఎప్పుడూ నిజం చెబుతాను కనుక తెలివిలేని వాణ్ణి ["దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" (కీర్తనల గ్రంథము 14:1).] అనిపించుకోను. నేను చెప్పిన వాటి కన్నా, చేసిన వాటి కన్నా

(తరువాయి 4వ పేజీలో)

**8** రోమీయులకు 12:4-5, 1 కొరింథీయులకు 10:17, అధ్యాయము 12, ఎఫెసీయులకు 2:13-22, 4:11-13, 5:22-32, ప్రకటన గ్రంథము 19:6-9, 21:2-3, 9-11 **9** అపొస్తలుల కార్యములు 1:8, రోమీయులకు 7:4-6, 8:14-17, 2 కొరింథీయులకు 12:9-10, గలతీయులకు 2:20, 5:16-17, 24, ఫిలిప్పీయులకు 4:13, 1 పేతురు 4:1-2, 1 యోహాను 2:15-17, 4:4, 5:18-20 **10** యెషయా గ్రంథము 24:17-23, మత్తయి సువార్త 7:13-14, 22:1-14, 24:37-51, అధ్యాయము 25, లూకా సువార్త 13:23-30, 2 థెస్సలొనీయులకు 2:7-12, హెబ్రీయులకు 6:4-8, 10:26-29, ప్రకటన గ్రంథము 21:24-27, 22:11-15 **11** మత్తయి సువార్త 8:11-12, 13:24-30, 36-42, 49-50, మార్కు సువార్త 9:42-49, లూకా సువార్త 3:15-17, యూదా 5-7, ప్రకటన గ్రంథము 14:9-11, 20:10-15, 21:8 **12** యెహెజ్కేలు 36:27, యోహాను సువార్త 14:15-20, 23, 26, 15:3-7, 17:21-23, 26, రోమీయులకు 8:9-17, 1 కొరింథీయులకు 3:9, 16-17, 2 కొరింథీయులకు 5:17-21, 6:16-18, గలతీయులకు 2:20, ఎఫెసీయులకు 3:16-21, ఫిలిప్పీయులకు 2:13, కొలొస్సీయులకు 1:27-29, 2 తిమోతి 1:14, 1 యోహాను 3:24, 4:4, ప్రకటన గ్రంథము 3:20

నా అన్వేషణ అంతటిలో క్రైస్తవ్యంలో సత్యం ఉందేమో అనేది నేను పరిశీలనకు కూడా తీసుకోలేదు. ఎందుకంటే, నేను వారి గురించి ఎప్పుడు ఆలోచించినా నా ఆలోచన వారిని కపటులతో సమానంగా చూపుతుంది. క్రైస్తవులుగా చెప్పుకుంటున్న వారిలో నేను కలుసుకున్న వారందరూ నా అంత లేదా నాకన్నా అధికంగా పాపాత్ములే.

కాబట్టి.. నాకు ఆ కాగితం ముక్క అందివ్వజూపిన యువకుడితో, "నాకు తెలుసు" అని చెప్పి అతడి నుంచి వెళ్లిపోవటానికి ప్రయత్నం చేశాను. యేసు అనే పేరు పట్లనే నాకు ద్వేషం, ఏహ్యభావం ఉండేది. అది నన్ను ఇబ్బంది పెడుతుంది. అతడు సంభాషణ కొనసాగించటానికి ప్రయత్నం చేశాడు. అతడు అంత్యకాలపు ప్రవచనముల గురించి చెప్తూ, బెవర్లీ హిల్స్ లోని ఒక కార్యాలయంలో దేవుడు ఆయనతో మాట్లాడిన తర్వాత వినోద వ్యాపారంలో చాలా విజయవంతమైన వృత్తిని వదులుకున్న యూదుడైన తన పాస్టరు టోనీ అలామో గురించి చెప్తున్నాడు. దేవుడికి సేవ చేసేందుకు సంపదలను విడిచిపెట్టిన మరొక యూదుని గురించిన మాటలు నన్ను వినేలా చేశాయి. మేము అక్కడ దాదాపు రెండు గంటల పాటు ఉన్నాం. నేను నా పాపముల పట్ల ఎంత న్యూనత భావం పొందానంటే.. అప్పటికప్పుడు, అక్కడకక్కడే రక్షణ పొందాలని నేను కోరుకున్నాను. అయితే ఆలస్యమైన కారణంగా తరువాతి రాత్రి చాలా సమీపంలోనే జరిగే ప్రార్థనలకు రావాలని అతడు నన్ను ప్రోత్సహించాడు. తరువాతి రాత్రి వరకూ నేను వేచివుండలేనంతగా ప్రభువు నన్ను నిజంగా భయానికి, న్యూనత భావానికి లోనుచేశాడు. కానీ.. వారు ఆ తరువాతి రాత్రి 8 గంటలకు సంఘమునకు రావలసినదిగా నాకు అనునయంగా చెప్తూ ఉన్నారు. నాకు చదువుకోవడానికి కొంత సువార్త సాహిత్యం ఇచ్చారు.

ఆ రాత్రి నా మనసులో ఒక యుద్ధం జరుగుతున్న అనుభవం అయింది. అన్ని సంవత్సరాలుగా యేసును అపహసిస్తూ ఆయన పేరును నిరర్థకం చేస్తున్న నేను, బూటకపు క్రైస్తవులను చూసినందువల్ల .. క్రైస్తవ్యంతో నాకు ఎలాంటి పనీ లేదని నేను అనుకునేలా చేసింది. కానీ నా హృదయంలో నాటిన దేవుని వాక్యం చాలా శక్తివంతమైనది. ప్రభువు నా సొంత మాటలనే నన్ను సవాలు చేయడానికి వినియోగించాడు. ఆయన నా హృదయంతో మాట్లాడాడు. "నీవు నిజంగా సత్యం కనుగొనాలని కోరుకున్నట్లయితే, నీవు కపటత్వాన్ని ద్వేషిస్తావని నీవు చెప్తున్నట్లయితే, నీవు తప్పనిసరిగా ఆ సంఘమునకు వెళ్లాలి. లేదంటే నీవూ ఒక కపటివే!" అని చెప్పాడు. ఆ తర్వాత, నేను యేసును అంగీకరించకపోతే నేను తొలుత నా మతి కోల్పోతానని ఆ తర్వాత నరకంలో శాశ్వతంగా కాలుతూ ఉంటానని ఆయన నాకు చూపించాడు.

దేవునికి కృతజ్ఞతలు. ఆయన నాకు విజయాన్ని అందించారు! ఆ తర్వాతి రాత్రి నేను చర్చికి వెళ్లాను. హాలీవుడ్ లోని క్రిసెంట్ హైట్స్ బూలెవార్డ్ మీద గల సంఘము ద్వారములోకి నేను ప్రవేశించిన వెంటనే.. నేను దేవుని గృహములో ఉన్నానని నాకు తెలిసింది! నేను పాపముతో ఎంతగా నిండిపోయినట్లు భావించానంటే మిగతా వారందరితో కలిసి సువార్త పాటలను పాడటానికి నాకు తగిన అర్హత లేదని అనిపించింది. నేను చేయగలిగిందంతా సిగ్గుతో నా తల దించుకుని ఉండటమే. ఆ రాత్రి పాస్టర్ సూసన్ అలామో సందేశం ఇచ్చారు. అది ప్రకటనల గ్రంథములోని చివరి అధ్యాయము నుంచి, "...ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము." ఆమె సందేశంలోని తుది వాక్యములు నాకు ఇంకా గుర్తున్నాయి, "ఈ దినము రక్షణ పొందు దినము, రేపు ఎన్నటికీ రాకపోవచ్చు." నేను జాగుచేసే వ్యక్తిని. కానీ, నేను తక్షణమే పూర్తి చేయాల్సిన పని ఇదని నేను తెలుసుకున్న ఒక విషయం ఇది. ప్రజలు వచ్చి ప్రార్థించాలని ఆమె ఆహ్వానించిన వెంటనే నేను ఆల్టర్ వద్దకు వెళ్లాను.

పాపాత్ముడి యొక్క ప్రార్థనను చెప్పిన తర్వాత నాకు కొత్త జీవితం లభించిందని నాకు తెలిసింది. కొంతకాలం కిందటే రక్షణ పొందిన సంఘములోని సహోదరులలో కొందరు నాతో పాటు ప్రార్థన చేస్తూ అక్కడే ఉన్నారు. నేను మోకాళ్ళపై నుంచి లేచిన తర్వాత పరుశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము పొందటం ఎలాగో నాకు సూచనలు ఇచ్చారు. మేము బేస్‌మెంట్ వద్ద ఉన్న ప్రార్థనా గదిలోనికి వెళ్లాము. ఆ ప్రాంతం దేవుని నిజముగా కోరుచున్న, దేవుని కొరకు బిగ్గరగా ప్రార్థన చేయుచున్న యువజనులతో నిండిపోయి ఉంది. మేము ఒక మూల ఖాళీ చూసుకుని ప్రార్థన చేయటం ఆరంభించాము. దేవుని శక్తి నా మీదకు ఎంత బలంగా వచ్చిందంటే నేను పరిశుద్ధాత్మ బాప్తీస్మము కొన్ని సెకనులలోనే తీసుకున్నట్లు అనిపించింది. నేను ప్రార్థన చేయుచున్నపుడు నిజంగా ఆయనే నా మెస్స్యయ్య అనేందుకు ప్రభువైన యేసు నాకొక సంకేతం ఇచ్చాడు. నా కొరకు ఆయన మృతిచెందడానికి, రక్తము చిందించడానికి నేనే బాధ్యుడనైనట్లు నేను శిలువ పాదాల చెంత ఉన్నట్లు నాకు అనిపించింది. నేను అదుపుచేయలేనంతగా విలపించటం ప్రారంభించాను. కానీ ఆయన క్షమాపణను పొందటం నేను అనుభవించాను. దివ్యమైన నవ్వుతో, ఆనందముతో నేను నిండిపోయాను.

కొంత కాలం తర్వాత నేను జెకర్యా 12:10లో చదివాను, "దావీదు సంతతి వారి మీదను యెరూషలేము నివాసుల మీదను శక్తి ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నా మీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు." నేను ఆ ప్రార్థనా గదిలో అనుభవించినది అచ్చంగా ఇలాగే ఉంది.

మేము ప్రార్థనా గది నుంచి పైకి వచ్చినపుడు దేవునికి సేవ చేయటం గురించి సంఘములోని ఒక సహోదరుడు నాకు వివరించాడు. నేను రక్షింపబడ్డాను. ఇప్పుడిక నేను ఆయనకు సేవ చేయాలి. దేవుని వాక్యమునందు నేను లోతుగా నాటుకుని, స్థిరము పొందాలి. ప్రార్థనలకు ముందు.. నేను సంఘమునకు వెళ్ళకముందు సంఘమునకు వెళ్లి, రక్షణ పొంది, శాన్ ఫ్రాన్సిస్కోలో నేను చదువుకుంటున్న కాలేజీకి వెళ్లి క్రైస్తవుడిగా కొనసాగవచ్చని భావించాను. కానీ ఆ తర్వాత నేను దేవుని మార్గముల నందు అభ్యాసము పొందవలసిన అవసరమున్నదని తెలుసుకున్నాను. వెంటనే సంఘము అందించే వసతిలో చేరాల్సిందిగా నన్ను ఆహ్వానించారు. అది చాలా యుక్తమైన, వివేకముగల పనిగా అనిపించింది. నేను మినిస్ట్రీలో భాగంగా మారినపుడు నాకు అవసరమైనవి అన్నిటినీ సంఘము సమకూరుస్తుంది. ఇటువంటి ఒక పరిచర్యను వృద్ధిచేసిన ఆ దేవుడు ఎంత అద్భుతమైన దేవుడు!

1970 జూలైలోని ఆ రోజు నుంచీ నేను టోనీ అలామో క్రైస్తవ మినిస్ట్రీస్ తో కలిసివున్నాను. మేము కొన్ని అసాధారణమైన వేధింపులు, కష్టాలు, పీడనలను ఎదుర్కొన్నాము. మేము ఎదుర్కొంటామని ప్రభువు మాకు చెప్పాడు. ఆయన దారుణమైన వాటిని ఎదుర్కొన్నారు – ఆయన అమాయకుడు, అబద్ధాల పుట్టతో ఆయనను హత్యచేశారు. మాకూ అలాగే జరుగుతున్నది. కానీ, సాతాను మాపై విధించే దేనినైనా అధిగమించే శక్తిని ఆయన (దేవుడు) మాకు ఇచ్చాడు. ఆయన మాకు చెప్పాడు, "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను."

షిమోన్ లెవిన్

## ఇండియా

క్రీస్తునందు ప్రియమైన సహోదరుడా,

మేము చీపురుపల్లి గ్రామం ప్రాంతంలో ఈ సాహిత్యాన్ని పంపిణీ చేశాము. వీటి ద్వారా చాలా మంది పరివర్తనము పొంది ప్రభువు వద్దకు వచ్చారు. ఆ ప్రాంతంలో మరొక క్రైస్తవ ప్రార్థనా కేంద్రమును ప్రారంభించాలని మేము ఆశిస్తున్నాము. ముస్లింలు కూడా ప్రభువును పొందుకున్నారు. గత రాత్రి మేము బహిరంగ సువార్త సమావేశములు నిర్వహించాము.

మీరు చేస్తున్న అద్భుతమైన పరిచర్యకు మేము నిరంతరం ప్రార్థిస్తున్నాము. మాకోసం ప్రార్థించండి.

క్రీస్తు నందు మీ సహోదరుడు,
సాల్మన్ రాజు కోలా,
ఆంధ్రప్రదేశ్, ఇండియా

# ఈ బండ మీద

(3వ పేజీ నుండి)

నన్ను గురించి మీరు గొప్పగా అనుకోరాదని నా అభిలాష. (అపొస్తలుడైన పౌలును ఆరాధించుట పాపము అగును.) కనుక నేను నన్ను గురించి గర్వంగా చెప్పుకోకుండా నిగ్రహించుకొంటాను. దేవుడు కనుపరచిన ఈ గొప్పవిషయాల వల్ల నాకు గర్వం కలుగరాదని నా శరీరంలో ఒక ముల్లు (ఇది దృష్టిమాంద్యము) ఉంచబడింది. అది సైతానుదూత. అది నన్ను బాధపెడుతూ ఉంటుంది. ఆ ముల్లు తీసివేయమని ప్రభువుతో (ప్రార్థనలో) మూడు సార్లు మొరపెట్టుకొన్నాను. కాని ప్రభువు నాతో, 'నీకు నా అనుగ్రహం చాలు. నా శక్తి నీ బలహీనత ద్వారా పరిపూర్ణత పొందుతుంది' అని అన్నాడు." మరొక మాటలో చెప్పాలంటే, పరిశుద్ధాత్మ ద్వారా తండ్రితో కలిసి అతడిలో జీవిస్తున్న యేసునైన తాను చాలునని పౌలుకు యేసు చెప్తున్నాడు. యేసు తన శిష్యులకు చెప్పినట్లు ఆయనలో అనగా క్రీస్తులో శక్తి వుంది – వాస్తవానికి అది పాతాళలోకపు ద్వారములను జయించి నిలుచుటకు అవసరమైన దానికన్నా ఎక్కువ శక్తి.[13] కాలము యొక్క ఈ సంకటమైన తుది దినములలో అన్ని కష్టములను తట్టుకొని నిలిచేలా సాయపడేందుకు, యేసు క్రీస్తు యొక్క మంచి సైనికుని వలె నిలిచేందుకు ఆయన కృప నీకు చాలును (2 తిమోతికి 2:3). అంతము వరకు సహించిన వారే రక్షింపబడుదురు (మత్తయి సువార్త 24:13).

ఈ ప్రార్థన చెప్పటం ద్వారా మీరు రక్షణను ఇప్పుడే పొందుకోండి:

**నా ప్రభువా నా దేవా, పాపియైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[14] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[15] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[16] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[17] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[18] ప్రభువైన యేసూ నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[19] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[20] ప్రభువైన యేసూ మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[21] మీరు నాతో సహ ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[22] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[23] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[24]**

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[25] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి, అది ఏం చెప్తుందో అలాగు చేయుము.[26]

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవుకూడ టోనీ అలామో పాస్టరుగారి సువార్త లిటరేచరుకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆ లిటరేచరు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ లిటరేచరు మరెవరితోనైనా పంచుకొనండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేనివిషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్టార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలమును రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8–12).

**13** యోవేలు 2:28–22, యోహాను సువార్త 14:12–14, అపొస్తలుల కార్యములు 1:8, 2:1–4, 4:8–13, 31–33, 2 కొరింథీయులకు 13:4, ఎఫెసీయులకు 1:18–23, 3:20–21, 1 యోహాను 4:4, ప్రకటన గ్రంథము 2:25–29 **14** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10–12, 23 **15** మత్తయి సువార్త 26:63–64, 27:54, లూకా సువార్త 1:30–33, యోహాను సువార్త 9:35–37, రోమీయులకు 1:3–4 **16** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **17** కీర్తనలు 16:9–10, మత్తయి సువార్త 28:5–7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17–18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3–7 **18** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25–36, హెబ్రీయులకు 10:12–13 **19** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **20** ఎఫెసీయులకు 2:13–22, హెబ్రీయులకు 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **21** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలస్సయులకు 1:14 **22** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37–40, రోమీయులకు 10:13 **23** హెబ్రీయులకు 11:6 **24** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **25** మత్తయి సువార్త 28:18–20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3–5 **26** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతికి 2:15, 3:14–17, యాకోబు 1:22–25, ప్రకటన గ్రంథము 3:18

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై లిటరేచరు కొరకుగాని మరియెక్కువ సమాచారము కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • info@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హోలీవుడ్లో హోలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 గంటలకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టరు అలామో గారి లిటరేచర్ డిస్ట్రిబ్యూటర్ అగుట ద్వారా ఆత్మల పంటను కోయు పనివానిగ నుండండి.

మా లిటరేచరు మరియు ఆడియో వర్తమానములు పంపించే ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ లిటరేచర్ నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నది (అపొ. కార్య. 4:12). దీనిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ పొందుపర్చండి:**

© Copyright January 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered January 2015

TELUGU—VOLUME 20800—*UPON THIS ROCK*